Reg. No. 1118. 315869

విడివత్రిక అణాన్నర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol 30 ANDHRA PATRIKA, MADRAS. Tuesday, 7-12-1943 No. 208

పరపక్షసహనం: ఔదార్యం

సత్యమూర్తిగారిలోవున్న గొప్పతనం

డాక్టరు జయకరుగారి ప్రశంస

మద్రాసు, డిసెంబరు 6.—

సత్యమూర్తిగారు పరపక్షాభిప్రాయములందు సహనంచూపి, గొప్ప ఔదార్యం అగుపరచిన దేశాభిమాని అని డా. జయకరుగారు నిన్న సాయంకాలం మహాజనసభా మందిరమున సత్యమూర్తిగారి చిత్రపటమును బహిర్గత మొనరించుచు నుడివిరి.

సమాధులపై ప్రశంసావాక్యాలురాసే ఆచారం మనలో వుంటే, "ప్రజాభిమతిని బడయుటకు ఉద్యమములనుకొని వాటికి ప్రజాదరణ సంపాదించినవ్యక్తి" అని సత్యమూర్తి గారిని గూర్చి వారిసమాధిపై వ్రాయదగుననిరి.

సభకు శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించిరి. పెద్దలనేకులువచ్చిరి సభా మందిరం పూర్తిగా నిండి బయట నెందరో నిలచిరి. మహాసభ ఉపాధ్యక్షులకు కె. భాష్యంగారు ఈ సభ కాంగ్రెసునకు రెండుసంవత్సరములు ముందు పుట్టినదనియు, సత్యమూర్తిగారు దీనికి అధ్యక్షులుగ కొంతకాల ముండిరనియు, యీ పటమును వారి మిత్రులకు సి. వెంకటరంగం చెట్టిగారు (జమ్ అండ్ కో) యిచ్చిరనియు తెలిపిరి.

జెయిలుకి ఆహుతి అయిరి

సాంబమూర్తిగారు సత్యమూర్తిగారితో 1917 సం॥ నుండి తనకుగల పరిచయంగూర్చి తెలుపుచు, ప్రజలమెప్పును బడసిన దేశాభిమాని, గొప్పచొరవగల వక్త, పార్లమెంటు వ్యవహారములందు దిట్ట, పరపక్షములను వాదమునందు సులభముగ పడగొట్టగల వాది యనిచెప్పి, సత్యమూర్తిగారు జెయిలులో పడి ఆనటికష్టాలు భరించలేక జబ్బుచేసి చనిపోయిరనియు, తనకు జెయిలు జీవితం సరిపడినదనియు, బయటుంటే జబ్బుచేస్తున్నదనియు, (నవ్వు) సత్యమూర్తిగారి కట్లు కాదనియు తెలిపిరి. జెయిళ్లలో రాజకీయ ఖైదీలకు పెడుతున్నకష్టాలు నాగరిక ప్రభుత్వానికి తగియుండలేదనిరి. సత్యమూర్తిగారు స్వాతంత్ర్యదేవతకు బలిదానమొనర్చబడిరనిరి.

జయకరుగారి ప్రశంస

డా॥ జయకరుగారు పటమును బహిర్గత మొనర్చి, 1941 సం॥ దసరాలో తాను సత్యమూర్తిగారింట త్యాగరాయనగరంలో, అతని చక్కని కూతురిచ్చిన కాఫీ త్రాగుచున్నపుడు, యింత త్వరలో ఆతను చనిపోవునని, తలంచి యుండలేదనిరి.

బిసెంటుగారు ప్రారంభించిన హోమురూలు ఉద్యమము ప్రచారం చేయుటకు సత్యమూర్తిగారు బొంబాయి వచ్చినపుడు తాను మొట్టమొదట వారిని చూచితిననియు, అపుడాతను తిలకు హోమురూలు పక్షమును, బిసెంటుపక్షమును ఏల కలిపివేయరాదని తనడుగగ, మహారాష్ట్రి రాజకీయాలు నీకు తెలియవు. గంగా యమునలవలె రెండు కొంతకాలం కొనసాగవలసిందే, చివరకు తప్పక కలుస్తాయని తాను చెప్పెననియు నుడివిరి. అపుడు సత్యమూర్తిగారు సంస్కృతం బాగా చదివినవారగుటచే మేఘదూతములోని శ్లోకములు కొన్ని ఉభయులు స్మరించుకొనిరని చెప్పిరి.

"ఆనాటినుండి సత్యమూర్తిగారు నేను బహిరంగసభలలో హోమురూలు ప్రచారం సాగించితిమి. సత్యమూర్తిగారు చిక్కు సమస్యలు తీవ్రవివాదములు చెలరేగిన సమయములందు తీవ్రయుద్ధములు (స్నేహరీత్యానే) కొనసాగించు వీరుడు. సి. ఆర్. దాసుగారిచే స్వరాజ్యపార్టీ ప్రచారానికి పంజాబు పంపబడి, గొప్పఫలితం చేకూర్చెను.

అంత చొరవగలవ్యక్తిని వేరొకరిని చూడలేదు. పార్లమెంటు వివాదమునందు సత్యమూర్తి కాంగ్రెసు పక్షానికి గొప్ప ప్రాపు. మొదట స్వరాజ్యపార్టీకి తత్పాత కాంగ్రెసు పార్టీకి చాల సేవచేసిరి.

"అది గొప్పసభ"

"కేంద్ర శాసనసభలో నేను న్నప్పుడు సత్యమూర్తిగారు లేరు. మా రోజులలోనున్నటువంటి గొప్ప సభ యింకెన్నడు వుండబోదు. పండిత మోతీలాలు నెహ్రూగారి నాయకత్వమున స్వరాజ్యపార్టీవారి డిప్యూటేషను మీ ప్రతినిధి శ్రీనివాసయ్యంగారు వీరుభయుల కలతల తీర్చుటకు మధ్య విజ్ఞప్తి చేసుడు ఎ. రంగస్వామయ్యంగారు చెనక అనేకమంది మంచి వక్తలతోను, జాతీయ విషయములన్నింటియందు వారికి తోడ్పడు చు మా ల వ్యాగారి నాయకత్వమున మా పక్షము, బ్రిటిషు ప్రభుత్వముతో చాలా యుద్ధములు తగిలి గెలిచినవి. అప్పటిలో 'నోఛేంజరుల' నేనామధేయం ప్రజాదరణ ఎక్కువబడసింది. రాజకీయాలలో ఒకప్పుడు ఒక్కొక పేరు బయటకు వస్తుంది. అప్పటి నోఛేంజరులిపుడు ఛేంజరులుగా మారిరి. (నవ్వు) అది కాలమహిమగాని పేరుకాదు. రాజకీయాలెట్లు మారుచుండునో తెలిపే దిక్సూచియిది



అటువంటి మహనీయులమధ్య సత్యమూర్తి వుంటే బాగుండునుగాని, వారపుడు రాష్ట్రసభలో వుండవలసివచ్చింది.

కాంగ్రెసు అభ్యర్థిగ నుండుటకు షరతులు

"తరువాత సత్యమూర్తిగారు, పూనాలో మాయింటికివచ్చి ఎన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థిగ నిలువరాదాయని కోరిరి. ఏ షరతులపైయని నేనడుగగ, నా షరతులు ముందు అత నడిగెను. శాసనసభలలో జరిపే కార్యక్రమం 1, 2 3 అని కొన్ని అంశములు నిర్ణయించుకొని, కాంగ్రెసుపార్టీవారంగీకరిస్తే అవి నిర్వహించుటకు మీరు మేము అంగీకరించి పనిచేదామని నేనంటిని. కాంగ్రెసు ఛారములో సంతకం ముందు చేయాలని వారు కోరిరి. అది అనవసరం. కాంగ్రెసు టిక్కెటు సంకుచితమయింది. శాసనసభా కార్యక్రమం విశాలమయిన జాతీయసమరంవంటిది కనుక, అ

(2) పేజి చూడుడు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

తిరుత్తనిలో కార్తీక కృత్తిగ ఉత్సవము.

యుద్ధపరిస్థితుల వలనను, ట్రెయిన్ సర్వీసు తగ్గింపబడుట వలనను, పై ఉత్సవ సందర్భమున తిరుత్తనికి పోవు యాత్రీకుల సౌకర్యార్థమై ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు ప్రత్యేక సదుపాయములు చేయజాలరు. చార్జీలలో తగ్గింపుగూడ చేయజాలరు.

మామూలుగా రైళ్లలోగల స్థలమునకు సరిపోవు టిక్కెట్లు అమ్మబడినతోడనే టిక్కెట్లుఇచ్చుట నిలిపివేయబడును కావున, ప్రజలు తమ సౌకర్యముకొరకై యీ ఉత్సవమునకు తిరుత్తనికి ప్రయాణము చేయవలదని సలహా యొసంగుచున్నాము.

కలకత్తా విమానదాడి వివరములు

500 సివిలియను ప్రజలకు గాయములు

పీరిలో మూడవవంతు మరణించిరి

న్యూఢిల్లీ, డిశంబరు 6:—

ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఆదివారం ఉదయము కలకత్తాపై జరిగిన జపాను విమానదాడిలో సైనికప్రముఖులు ముగల లక్ష్యములకును సైనికులకును ప్రజలు బహుస్వల్పమని తరువాత వచ్చినవార్తల వల్ల గ్రహింపబడినది. సైనికులలో ఒకడు చనిపోయెను, 18 గాయపడిరి. సివిలియన ప్రజలు 500 గాయపడిరి. వీరిలో మూడవవంతు పైగా మరణించిరి.

కలకత్తాకు రక్షణశాఖ సభ్యుని రాక

కలకత్తా, డిసెంబరు 6:—

ఇండియాప్రభుత్వపు ప్రజారక్షణశాఖా సభ్యుడగు సర్ ఫిరోజుఖాను నూనుగారు ఆదివారంరాత్రి భోజనం చేయుచుండగా కలకత్తాపై శత్రువిమానదాడి జరిగిన సమాచారమిచ్చినారు. మరునాడు సోమవారం తెల్లవారగానే విమానంమీద ఢిల్లీనుంచి బయలుదేరి కలకత్తాకు మధ్యాహ్నమునకు చేరుకొన్నారు. వారివెంట సివిలియన్ డిఫెన్సు డైరెక్టరు జనరలను సైమన్సుగారున్నూ, సివిలియన్ డిఫెన్సు టెక్నికలు డైరెక్టరుగారు వుగారున్నూ వెళ్లారు. బాంబులుపడిన ప్రాంతాలన్నీ తనిఖీచేసారు. కూలీలు నివసించే ఇండ్లప్రాంతాలలోనే జనం ఎక్కువగా నష్టపడ్డారు.

సర్ నూన్ విజ్ఞప్తి

విమానదాడి శరణ్యములలోచేరి దాగకొన్నవారి కెవ్వరికిన్ని దెబ్బలు తగులలేదు. ఒక శరణ్యమునిండా జనులు దాగియుండిరి. దానికి 5 గజముల దూరంలో ఒకబాంబు పడింది. కాని శరణ్యంలో ఉన్న వారికెవ్వరికి దెబ్బ తగులలేదు. కాబట్టి విమానదాడులు జరిగినప్పుడు జనులందరూ శరణ్యములకు చేరుతూ ఉండవలెనని ప్రజారక్షణ శాఖాసభ్యుడు ప్రజలకు విజ్ఞప్తి చేసెను.

ప్రజలలో భీభత్సంలేదు

విమానదాడివల్ల ప్రజలలో భీభత్సం లేదు. నగరంలోని నిత్యకృత్యవ్యాపారం యథావిధిగానే జరుగుచున్నది. విమానదాడి జరిగినతోడనే ఫెరు బ్రిగేడు దళమున్నూ ఏ. ఆర్. పి. ఆఫీసర్లున్నూ, పోలీసువారున్నూ మంటలను వెంట వెంటనే ఆర్పివేశారు. సొత్తునష్టం విశేషం కలుగలేదు.

గాయపడిన స్త్రీలను, పురుషులను, బిడ్డలను చూచుటకు సర్ ఫిరోజుఖాను నూనుగారు ఆస్పత్రికి వెళ్లిరి. చాలామంది రోగులతో మాట్లాడిరి.

సైనికులకు చేయుచున్న సహాయమును సర్ ఫిరోజుఖానునూనుగారు ప్రశంసించిరి. సాయంత్రము ఆయనరైటర్సు బిల్డింగ్సులో ప్రధానమంత్రి సర్ నాజిముద్దీన్ ఫీస్ సివిల్ డిఫెన్సుకమిషనరు విలియమ్సు, బెంగాల్ ప్రభుత్వ ఉన్నతాధికారులతో దాని వల్ల నేర్పడిన సమస్యలనుగూర్చియు, పారక్షణమునుగూర్చియు చర్చించిరి. మంగళవారం ఉదయము రైటర్సుబిల్డింగ్సులో సర్ ఫిరోజుఖానుగారిని కలిసికొని విశిష్టవిషయములు చర్చించు నిమిత్తము పత్రికాప్రతినిధులకు ఆహ్వానము పంపవలెనని సభలో నిర్ణయింపబడెను.

1944 సం॥లో గొప్ప పసిఫిక్ యుద్ధం

కర్నల్ నాక్స్ జోస్యం

వాషింగటన్, డిసెంబరు 6:—

పెరల్ హార్బర్, సోలమన్సు న్యూగినీ, అల్యూషియన్ దీవులు బర్మా, ఇండియా, డచ్ ఈస్టిండీస్, చైనా రంగాలనుంచి జపానుపై బడడానికి మిత్రరాజ్యబలములు సన్నాహపడుతున్నవనీ, 1944లో శత్రువాకాబలములకు మిత్రరాజ్యశక్తులకు పెద్ద పెద్ద సంఘర్షణలు జరుగుతవనీ, విజయపరంపంట నడుస్తూ సముద్రమార్గాన చాల దేవులలో నిల్చి, విజయచిహ్నాముల నెగురవేసుకుంటూ తిరిగి మిత్రరాజ్యనౌకలు ప్రయాణం సాగించగలవనీ అమెరికా విదేశాంగమంత్రి కర్నల్ నాక్స్ నేడు ప్రకటించాడు.

రాజకీయ ఖైదీలకు జూరీవిచారణ

లండనుసభలో సూచన

లండను, డిసెంబరు 6:—

నేడు ఎథెల్‌మానిన్ గారి అధ్యక్షతన జరిగిన భారతస్వాతంత్ర్య ప్రచారసంఘ వార్షికసభలో నుపన్యసించుచు భారతదేశమునందలి రాజకీయ ఖైదీలకు జూరీచే విచారింపబడు హక్కువుండవలెనని రెజినాల్డు రేనాల్డుగారు చెప్పిరి. భారతదేశమునందలి ఆహారసమస్యనుగూడ సభవారు చర్చించిరి. భారతదేశ దుస్థితినిగూర్చియు, కలరావ్యాప్తినిగూర్చియు ప్రాంతసరు గంగూలీ గారు వివరించి 'ప్రస్తుత దుస్థితికి కారణములనుగూర్చి లిన్‌లిత్గో ప్రభువును సంజాయిషీ కోరవలెననిరి. ఈ దుస్థితికి బాధ్యులు ఇండియా ప్రభుత్వమువారేననియు, భారత ఆహారశాఖ అసమర్థత జూపుచున్నదనియు ఆయన చెప్పెను.

భారతస్వాతంత్ర్యమునకై కమిటీవారు చేయుచున్న కృషిని కార్యదర్శి వివరించెను.

థామస్ ఎథెల్‌మానిన్, రెజినాల్డు రేనాల్డు, ఫ్రాంక్ నోరాబిన్, ఫెన్నార్ బ్రాక్‌వే మున్నగు ప్రముఖులు సభనలంకరించియుండిరి.

మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి అరెస్టు

వార్ధాగంజ్, డిశంబరు 6:—

వార్ధా మునిసిపలు ఎన్నికలయందు కాంగ్రెసు అభ్యర్థిగా సాంబా ఉయిగారు పోటీ చేస్తున్నారు. ఎన్నికలు డిశంబరు 20 వ తేదీన జరుగనున్నవి. వీరు యీ ఎన్నికల సందర్భంలో ఒక కరపత్రమును ప్రకటించారనిన్నీ అది ప్రజలను వక్రింప జేసేదనిన్నీ పోలీసువారు నిర్ణయించి ఆయనను ఇండియా డిఫెన్సు 34 రూలు 38 రూలుక్రింద అరెస్టుచేసారు. ఎన్నికలు సక్రమంగా జరుగుటకు వీలు లేకుండా ఆటంక పరచే కరపత్రమని ప్రాసిక్యూషను తరపున వాదించారు. ఈ వ్యవహారం పూర్తిగా విమర్శింప బడేవరకు డిసెంబరు 15 తేదీవరకు ఆయనను రిమాండులో ఉంచారు.

శ్రీ ఆగాఖాను భవనానికి దేవదాసుగాంధి

పూనా, డిసెంబరు 6:—

శ్రీ దేవదాసు గాంధిగారు నేటి మధ్యాహ్నము యిచ్చటికివచ్చి, తల్లిని చూచుటకు వెంటనే మోటారులో ఆగాఖాన్ ప్యాలెసుకు వెళ్లిరి.

50 లక్షలమందిని జపాను బలి ఇవ్వగలదు

ఉదాసీనత పనికిరాదని కర్టిను ప్రధాని హెచ్చరిక

కాన్‌బెర్రా, డిసెంబరు 6:—

పసిఫిక్ యుద్ధంలో 50 లక్షల మందిని జపాను త్యాగంచేయ్యడానికి సిద్ధంగావున్నదని అంటూ శత్రుచర్యల పట్ల ఔదాసీన్యం కూడదని ఆస్ట్రేలియా ప్రధాని మిత్రమండలిని ఇలా హెచ్చరిస్తున్నాడు:

"హిట్లరును గెలువగానే, గబుక్కున వచ్చి తృటిలో జపానును ఓడించి వేయగలమని అనుకోవడం పొరబాటు. అది పనికిమాలిన ప్రసంగం, ప్రమాదకరమైన ప్రసంగం కూడాను.

"మిత్రబలములు తమకున్న కొలది శక్తిని వినియోగించి శత్రువుకు ఆయువుపట్టులనదగు అనేక ప్రదేశములను ఆక్రమించి వున్నవి. ఇక యిప్పుడు కొత్తగా ప్రదేశాలు ఆక్రమించకుండా యెంతకాలం జపానును అదిమివుంచినా, అది జపానుకు అనుకూలమే గాని ఇతరంకాదు.

"కనక చేయవలసిన దేమిటంటే బాగా బలం సమకూర్చుకుని జపాను సామ్రాజ్యంపైన దెబ్బతీయవలెను. జపాను తన సామ్రాజ్యాన్ని పదిలపఱచుకోక మునుపే దానిపై దెబ్బపడవలెను, అక్కడనుంచి సామ్రాజ్యంలోని అంతర్భాగంలోకి మిత్రబలములుమరికి విరవకు జపాను నడిసెత్తినే దెబ్బకొట్ట వచ్చును."

సిరియా, లెబనాన్ మంత్రుల చర్చలు

బీరుట్, డిశంబరు 7:—

జనరల్ కాట్రూ ఆల్జీర్సునంచి సిరియా తిరిగివచ్చిన తర్వాత ఆయనతో సంప్రదించవలసిన వ్యవహారములను గురించి లెబనాన్, సిరియా ప్రధానులు, విదేశాంగమంత్రులు కలిసి నిన్న సమాలోచించుకున్నట్లు తెలుస్తున్నది.

న్యూగినీయుద్ధం:

హూవాను ద్వీపకల్పంలో ఆస్ట్రేలియన్ పురోగమనం

న్యూ నైరృతిపసిఫిక్కు, డిశంబరు 6:—

హూవాను ద్వీపకల్పంలో ఆస్ట్రేలియను సేన రెండు మైళ్ల ముందుకు పోయెను.

న్యూ బ్రిటను దీవిలోని యీశాన్య కొనకద్ద 6 వేల టన్నుల జపానువాన ముంచబడెను.

ఎంప్రెస్ అగస్టా సముద్రమువద్ద నున్న జపానువారి స్థావరముల మీద మిత్రయుద్ధనౌకలు ఫిరంగులను కాల్చెను.

ఇనేనూ రూజ్‌వెల్టు సంప్రదింపులు

న్యూయార్కు, డిసెంబరు 6:—

టర్కీ అధ్యక్షుడు ఇనేనూ ప్రెసిడెంటు రూజ్‌వెల్టును కలుసుకోడానికి వెళ్ళినాడన్నవార్త అంకారాలోని రాజకీయప్రముఖులవర్గాలలో గృహపడినట్లు వర్తమానం వచ్చిందని కొలంబియా రేడియోలో ప్రకటించారు. బెర్నీ (స్విట్జర్లాండు) రేడియోలో ప్రకటించినవార్త కొలంబియా రేడియోకు ఆధారమైనదని తెలుస్తున్నది.

జర్మనీలో కలకలం

ఇనేనూ ప్రయాణాన్నిగురించి జర్మను హాత్తాసంస్థ ఇలా ప్రకటించింది: "ప్రధాని సారాజోగ్లు, విదేశాంగమంత్రి మెమెంజోగ్లుగారలను వెంటబెట్టుకుని ఇనేనూ సంప్రదింపులకోసం కెయిరో వెళ్లాడు. అంకారాలోని సోవియట్‌రష్యా రాయబారిసైతం వీరిని సంబంధించాడు.

"టర్కీ యుద్ధంలో దిగవలెనని కెయిరో సమావేశంలో నిర్ణయమైన మాట అబద్ధమనీ, టర్కీ శ్రేయస్సుకు భంగం కలగనంతవరకు అది అగ్నిగుండంలో దుముకదనీ, ఎందుకైనా పరేటర్కీ సేనలు మాత్రం సర్వసిద్ధంగా వున్నవనీ ఆంగ్లవ్యామోహపీడిత యాల్చిన్ (ఒక టర్కీ రచయిత) 'తనీన్' పత్రికలో వ్రాశాడు."

టెహరాను నిర్ణయాలు

సైనిక రాజకీయ సమస్యలపై చర్చలు

టెహరాన్, డిశంబరు 6:—

నాజీ జర్మనీతోను, దాని యండ నున్న దుష్టగ్రహాలతో పోరిష్టిసంపూర్ణ విజయం సాధించేటందుకు టెహరాన్‌లో పెద్దలు మార్గం అన్వేషించారు.

మిలిటరీ వ్యవహారములేగాక రాజకీయసమస్యలు కూడ రాజ్యత్రయ నాయకులను ఎదుర్కొన్నవి. పోలండు రాజకీయసమస్య సందర్భంలో సోవియట్ యూనియన్ పోలండు తగాదా చర్చించవలసివచ్చెను. ఇదిగాక బాల్కన్ సమస్య వున్నది. టర్కీ వైఖరి, అక్షరాజ్య ఉపగ్రహముల ధోరణి, విజయానంతరం జర్మనీపట్ల మిత్రమండలి వైఖరి - ఈ సమస్యలన్నీ సభలో రాజ్యత్రయాధిపతులు చర్చించవలసివుండెను.

జర్మనీశక్తిని నాశనం చేసేటందుకనితూర్పు, పడమర, దక్షిణం మూడుదిక్కుల నుంచీ యెప్పుడు ఏ విధంగా దెబ్బతీయవలసిందీ నిర్ణయమైనదని, తమకు తద్విషయమై సంపూర్ణంగా ఏకీభావం కుదిరిందనీ మార్షల్ స్టాలిన్, చర్చిల్ ప్రధాని, ప్రెసిడెంట్ రూజ్‌వెల్టులు ముగ్గురు కలిసి డిసెంబర్ ఒకటవ తేదీన టెహరాన్‌నుండి ప్రకటించారు. ఆ ప్రకటనలో యింకా ఇలా వున్నది:

నాలుగురోజులుగా ఇక్కడ సమావేశమై ముగ్గురము యుద్ధం, శాంతి రెంటికి సంబంధించిన సమస్యలను చర్చించాము.

"చిన్న రాజ్యములు, పెద్ద రాజ్యములన్నీ మా రాజ్యముల ప్రజలతో పాటుగా అత్యాచారము కూలద్రోసి బానిసత్వమును నిర్మూలించడానికి, ప్రజాపోషణ, అసహనం మాయమైపోవడానికి సహాయపడవలెనని కోరుతున్నాము.

యుద్ధంలో విజయానికి, తదనంతరం శాంతిస్థాపన పునర్నిర్మాణ కార్యాలలో మా మూడు రాజ్యములు కలిసి పరస్పర సహకారం గలిగి కృషిచేయవలెనని ముగ్గురము నిశ్చయించుకున్నాము."

కార్డెల్‌హల్ సంతృప్తి

తూర్పునుంచి, పడమటినుంచి, దక్షిణంనుంచి మిత్రబలములు యేకమై శత్రువుపై దూకడానికి తగినసమయాన్ని ఏకగ్రీవంగా రాజ్యత్రయం టెహరాన్‌లో నిర్ణయించుకోవడం మహాకార్యమని అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్‌హల్ నేడు ప్రకటించాడు. అన్నిరంగములందును ఆక్షబలములను ఎదుర్కొని పోరుటకు మిత్రబలములు సంసిద్ధంగావడం సంతృప్తికరమని ఆయన అన్నాడు.

ఉత్తరాఫ్రికాలో చర్చిల్

టెహరాన్‌నుండి ఉత్తరాఫ్రికా తిరిగి వచ్చిన చర్చిల్ మధ్యప్రాచ్యంలోని బ్రిటిష్ బలాధిపతులను కలుసుకొని సంప్రదించాడని తెలుస్తున్నది.

సభాస్థల ప్రాధాన్యం

టెహరాను చిత్రమైన ప్రదేశం. కొత్త పాతల, ప్రాచ్య-పశ్చిమముల సంధి అక్కడ ప్రత్యక్షం. అందుకనే కాబోలు టెహరానులో రాజ్యత్రయం సభ జేసింది!

స్టాలిన్‌గ్రాడ్ ఖడ్గం

టెహరాన్‌లో సోవియట్ రాయబార కార్యాలయంలో చర్చిల్ ప్రధాని మార్షల్ స్టాలినుకు 'స్టాలిన్‌గ్రాడ్ ఖడ్గం' బహూకరించాడు.

ఇరాన్ ప్రభువు సత్కారం

ఇరాన్ ప్రభువు రూజ్‌వెల్టుకు ఒక చక్కని తివాసీ, స్టాలినుకు మేలురకమైన ఉన్ని, పట్టు కలసిన దుప్పటి బహూకరించి సత్కరించాడు.

నాజీలపాలిటి యమకింకరులు

లండను, డిసెంబరు 6:—

టెహరాన్ నిర్ణయంపై సంతకాలు పెట్టిన స్టాలిన్, చర్చిల్, రూజ్‌వెల్టులు నాజీలపాలిటి యమకింకరులవలె నున్నారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్యాఖ్యానం.

జర్మనీ సర్వనాశనం శీఘ్రమునా పేజీపురుగా లొంగిపోవచ్చునానే ఆ భిప్రాయం కొంతవరకు లేకపోలేదు. అట్లయినప్పటికీ జర్మనీ సాయుధశక్తిని పూర్తిగా క్రిందుపఱచనిదే మిత్రమండలికి నిద్రపట్టదు.

తోడేలు గొఱ్ఱెచర్మం కప్పుకున్నంత మాత్రాన దానిసైజు ఎక్కడికి పోతుంది? ఇదీ జర్మనీపట్ల టెహరాన్‌లో సభజేసిన పెద్దలవైఖరి.

జర్మనీ ఉపద్రవాలు, నాజీలనంటిపెట్టుకునివుంటే తమకు సర్వనాశనం తప్పదని గ్రహించడం మేలు.

ఇక మిగత అంశాలలో మాస్కో నిర్ణయములకు తాత్పర్య సూచకంగా మాత్రమే టెహరాన్ నిర్ణయములు వుంటున్నవి.

ఇరాన్ ప్రభువుకు చర్చిల్ లేఖ

టెహరాన్, డిశంబరు 6:—

ఇరాన్ రాజకీయ ప్రతిపత్తిపై రష్యా, బ్రిటను, అమెరికాలుచేసిన ప్రకటన ఇరానుకు సంతృప్తికరంగా వుంటుందని ఆశిస్తూ చర్చిల్ ప్రధాని ఇరాన్ ప్రభువుపేర ఒకలేఖ వ్రాశాడు.

మార్షల్ స్టాలినుతో పాటు టెహరానుకు వచ్చినరష్యనురాయబారవర్గంలో మార్షల్ టిమొషెంకో, మార్షల్ జుకావులుకూడా వున్నట్టు నమ్మకంగా తెలుస్తున్నది. కాని అధికారరీత్యా వారిరాక తెలియచేయబడలేదు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ పట్టప్రదాన సభ

బెజవాడ, డిసెంబరు 7:—

ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభ విశ్వవిద్యాలయ స్థిరపీఠమైన వాల్తేరులో గాక గుంటూరులో యీ సంవత్సరంకూడా 11 తే జరుగును. గుంటూరులో యీ పట్టప్రదాన సభ జరుగుటకిది రెండో యేడు. సభాధ్యక్షత గవర్నరైన సర్. ఆర్థరు హోపుగారు వహిస్తారు. మద్రాసు గవర్నరుగారి అడ్వయిజరగు ఎస్. వి. రామమూర్తిగారు స్నాతకోపన్యాస మొసంగెదరు.

గంటలపంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ ద్వాదశి
1943 సం॥ డిసెంబరు 8 బుధవారం
బు॥ ద్వా రా 11-32 అశ్వి సా 6-2 వర్జ్యం
మ 2-10 ల 3-43 కు.
శు॥ త్రయో॥ డిసెంబరు 9 గురువారం
సు॥ త్ర రా 10-37 భ సా 5-41 వర్జ్యం
తె 5-47 ల 7-20 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ ఏకాదశి
మంగళవారము

టెహరాన్ సమావేశము

టెహరాన్ నగరమున మిత్రనాయకుల సమావేశము అనేక విధముల చరిత్రాత్మకమైన దనుటకు సందియము లేదు. రష్యా, బ్రిటను, అమెరికా దేశములు ఇంతకాలముగ అక్షరాజ్యములతో పోరాడుచున్నను, ఈ ప్రభుత్వముల నాయకులు ముగ్గురు ఒక్కచోట సమావేశమై సంప్రదించుకొని యుద్ధవ్యూహమును నిర్ణయించుకొనుట కిదియే ప్రథమము. మూడు వత్సరములుగ నీ మూడు రాజ్యములు కలసి పోరాడుచున్నను, వీనిలో పరస్పర మపోహలు లేవని గాని, సంపూర్ణ మగు ఏకాభిప్రాయము గలదని గాని చెప్పుట కష్టము. మిత్రరాజ్యములకు ఖముగ సంగ్రామమును సాగించుట కీయపోహలు కొంతవరకు ప్రతిబంధకములుగ నున్నవని అంగీకరింపక తప్పదు. స్టాలిన్, రూజ్వెల్టు చర్చిలు ప్రధానులు ముగ్గురు నేకగ్రీవముగ "సంగ్రామ నిర్వహణకును, శాంతి స్థాపనకును గూడ, ఈ మూడుదేశము లేక హృదయముతో వ్యవహరించు"నని ఇపుడు గానించిన ప్రకటనమువలన నీ యపోహలు చాలవరకు తొలగి, మిత్రరాజ్యముల సంబంధములందు నూత నాధ్యాయ మారంభము గావచ్చును.

జర్మనీకి రెండవవైపున కొత్త రంగముల నేర్పరుపవలెనని రష్యను నాయకులు చిరకాలముగ మొరపెట్టుచుండిరి. అట్టి కొత్తరంగముల ప్రారంభింపనది, జర్మనీని పడగొట్టుట అసాధ్యమని బ్రిటను అమెరికాలు గూడ అంగీకరించుచుండెను. అయినను ఆ కొత్త రంగము లింతవరకు వెనుకకే పోవుచు, సోవియటు నాయకులకు నిస్పృహ కల్గించుచున్నవి. "దక్షిణము నుండియు, పడమటి నుండియు జర్మనీపై దాడి సాగించవలసిన సమయమును గురించియు, దాని వ్యాప్తిని గురించియు మూడు రాజ్యముల నాయకులకును ఇపుడే కీకాభావ మేర్పడె" నని టెహరాన్ ప్రకటన దెలుపుచున్నది. స్టాలిన్ ప్రధాని ఈ విషయమున సంతృప్తి నందెను గనుక, అచిరకాలములోనే జర్మనీకి కొత్తయుద్ధరంగములు ప్రారంభమగునని భావింపవచ్చును. కాని పీఠిరంగముల నెంతత్వరితముగ ప్రారంభింపనుద్దేశించినను— శీతకాలము దండయాత్రల కనుకూలము గాకపోవుటచే — వసంతరుతువు తోడ సౌకర్యము గాదు. బ్రిటను, అమెరికను నాయకులు మొదటి నుండియు చెప్పుచున్నది కొత్త రంగముల రాబోవు వేసవియందు ప్రారంభించెద నని యే. జర్మనీకి విధింపవలచిన యుద్ధవిరామ మరతులను మిత్రనాయకు లీ సమావేశమున నిర్ణయించెద రనియు, జర్మనీలో తిరుగుబాటు చేసి నాజీ నాయకత్వమును కూలద్రోయవలసినదని జర్మను ప్రజల హెచ్చరించెదరనియు ఇటీవల బలమగు వదంతులు వ్యాపించెను. కాని, అట్టి హెచ్చరిక ఎద్దియు నీ ప్రకటనయందు గాన్పించదు. సరిగదా "జర్మనీ బేషరతుగా లొంగి పోవలెన"ని ఇదివరకు మిత్రనాయకులు కొనిన నిర్ణయము గూడ ఈనాయకత్రయము ప్రకటనయందు ధ్రువపరచి యుంచకపోవుట విచిత్రముగ గనుపింపక మానదు.

సంగ్రామానంతరము ప్రపంచమున నీ మూడు రాజ్యములును నెలకొల్పదలచిన, 'శాంతి'ని గురించి గూడ, ఈ ప్రకటన చాలసందిగ్ధముగ నున్నది. "సంగ్రామానంతరము, ప్రపంచము సందలి వివిధజాతులు విజాతీయనిరంకుశత్వముల భయము లేకుండ, ఎవరి జీవితములు వారు స్వేచ్ఛగ గడుపుకొనగల కాలమాసన్నమగు"ననియు, ప్రపంచము నుండి 'సంగ్రామభీతి తరిమివేయబడు'నియు, ఈ ప్రకటనయందు చెల్లడింపబడిన ఆశయములు ఉత్తమమైన పనులకు సందియము లేదు. కాని ఉదారమగు నీ యాశయములు సఫలము గావలె నన్నచో, భారతదేశమునకును, ప్రపంచమం దితర పాలితదేశములకును మిత్రరాజ్యములు వెంటనే స్వాతంత్ర్య మొసగి ప్రజాప్రభుత్వముల నెలకొల్పుకొనుట కవకాశ మొసగవలసియున్నది. కాని శెయిరో ప్రకటనలగాంచు చోనానదాశయము లాచరణలోనికి వచ్చు సూచనలు కనుచూపు దూరమం దెచ్చట నుగనుపింపవు.

హితవాద పత్రికాధిపతి పై ఉత్తరువు

ప్రభుత్వము వారు రద్దు చేసికొనిరి

నాగపూరు, డిసెంబరు 6:— మధ్యరాష్ట్రముల ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:— ఇటీవల 116-వ దేశరక్షణనిబంధన ననుసరించి జారీచేయబడిన ఉత్తరువును హితవాద పత్రికా సంపాదకుడు ఉల్లంఘించిన విషయమై రాష్ట్రీయప్రెస్ అడ్వయిజరీ కమిటీవారు విచారించిరి. ఆ. భా. పత్రికా సంపాదకుల స్థాయిసంఘసభ నుండలి యితర పక్షములతో సంప్రదించినమీదట ఈక్రింది ఉత్తరమును తాను పత్రికా సంపాదకసభాధ్యక్షునకు వ్రాసెనని హితవాదపత్రికా సంపాదకుడు కమిటీవారికి తెలియజేసెను. "బ్లెయిరు రాజీనామా విషయమై హితవాదపత్రిక ఆగస్టు 21 తేదీ సంచికలో ప్రచురింపబడిన వ్యాసమువల్ల సెన్సార్ల మూలకముగానే వార్తబయలుపడవచ్చెనను అభిప్రాయము కొందరికి కలిగినది. ఇట్టి అభిప్రాయమునకు కారణమాదంతయు లేదని గత అక్టోబరు 28 తేదీన నేను మ॥ రా॥ ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీకి తెలియజేయుటిని ఆమాటనే ఉద్ఘాటించుట కిట్టి వ్రాయుచున్నాను."

'సెన్సారు చేయబడిన వుత్తరం కథ' అను శీర్షికను పత్రికలో ప్రచురింపబడిన వ్యాసమునకు గూడ పై ఉత్తరము వర్తించునని హితవాద పత్రికా సంపాదకుడు, కమిటీవారికి తెలియజేసెను. ఈ స్థితి గతులలో ఈవిషయము నింతటితో వదలివేయవలెనని అడ్వయిజరీ కమిటీవారు ప్రభుత్వమువారికి సలహానొసగిరి. మొదటి వ్యాసములో సెన్సార్ షిప్ విషయమై ప్రస్తావించుటవల్ల అపోహలు కలిగెనని యిప్పుడు స్పష్టమగుటచేత ప్రభుత్వము వారడిగి తెలిసికొన్న గోరిన సంగతులవల్ల యిప్పుడు ప్రభుత్వమువారికి ప్రయోజనమేమి యనుండదు కనుక యిందు విషయమై యింకను చర్య గైకొనుట అనవసరము. హితవాద పత్రికా సంపాదకునిపై జారీచేసిన ఉత్తరువును ప్రభుత్వమువారు రద్దు చేయుచున్నారు.

బెంగాల్ గవర్నరు స్థితి

కలకత్తా, డిసెంబరు 6:— తగినంత ఆహారము పుచ్చుకొనజాలక పోవుటచేత, బెంగాలు గవర్నరు సర్ జాన్ హెర్బర్టుగారివ్యాధి గతవారము ప్రబలమయ్యెనని నేటి ఉదయము 11 గంటలకు ప్రభుత్వభవనమునుండి ప్రకటన వెలువడినది.

మరతులను మిత్రనాయకు లీ సమావేశమున నిర్ణయించెద రనియు, జర్మనీలో తిరుగుబాటు చేసి నాజీ నాయకత్వమును కూలద్రోయవలసినదని జర్మను ప్రజల హెచ్చరించెదరనియు ఇటీవల బలమగు వదంతులు వ్యాపించెను. కాని, అట్టి హెచ్చరిక ఎద్దియు నీ ప్రకటనయందు గాన్పించదు. సరిగదా "జర్మనీ బేషరతుగా లొంగి పోవలెన"ని ఇదివరకు మిత్రనాయకులు కొనిన నిర్ణయము గూడ ఈనాయకత్రయము ప్రకటనయందు ధ్రువపరచి యుంచకపోవుట విచిత్రముగ గనుపింపక మానదు.

సంగ్రామానంతరము ప్రపంచమున నీ మూడు రాజ్యములును నెలకొల్పదలచిన, 'శాంతి'ని గురించి గూడ, ఈ ప్రకటన చాలసందిగ్ధముగ నున్నది. "సంగ్రామానంతరము, ప్రపంచము సందలి వివిధజాతులు విజాతీయనిరంకుశత్వముల భయము లేకుండ, ఎవరి జీవితములు వారు స్వేచ్ఛగ గడుపుకొనగల కాలమాసన్నమగు"ననియు, ప్రపంచము నుండి 'సంగ్రామభీతి తరిమివేయబడు'నియు, ఈ ప్రకటనయందు చెల్లడింపబడిన ఆశయములు ఉత్తమమైన పనులకు సందియము లేదు. కాని ఉదారమగు నీ యాశయములు సఫలము గావలె నన్నచో, భారతదేశమునకును, ప్రపంచమం దితర పాలితదేశములకును మిత్రరాజ్యములు వెంటనే స్వాతంత్ర్య మొసగి ప్రజాప్రభుత్వముల నెలకొల్పుకొనుట కవకాశ మొసగవలసియున్నది. కాని శెయిరో ప్రకటనలగాంచు చో నానదాశయములాచరణలోనికి వచ్చు సూచనలు కనుచూపు దూరమం దెచ్చట నుగనుపింపవు.

హిందూమత విశుద్ధతను నిలపవలెను

యువకులకు డా. జయకర్ హితవు

చెన్నపురి, డిశంబరు 7:— హిందూమత విశుద్ధతను నిలిపి అభ్యుదయ పథమునకెట్టి దానిసంరక్షణమును పరిపాలన వ్యాప్తిచేయవలెనని డా॥ జయకరుగారు, నిన్న సాయంత్రము త్యాగరాయనగరం హిందీ ప్రచారసభలో వారి గౌరవార్థము మాంబళం యువజన సమాజమువారు గావించిన సన్మాన సందర్భమున తెలిపిరి.

డా॥ జయకరుగారు మాట్లాడుతూ ఇట్లు చెప్పిరి:— మద్రాసు పౌరుల వాత్సల్యము ప్రశంసనీయము. మహారాష్ట్రుల తోబాటు హిందూమత విశుద్ధతను నిలుపువిధి మీపైన గూడ నున్నది. అభ్యుదయముతో గూడిన విశుద్ధతను నిలుపవలెనని నేను మీకు చెప్పుటలో ప్రత్యేక అర్థమున్నది. ఊన, జటలను వర్ణించుటలో మహారాష్ట్రులను చెన్నరాష్ట్రీయులను మొదట చెప్పదగినవారమని ఒకసారి మాలవ్యాపండితునితో నేను తెలిపియుంటిని. సంస్కృతి ఆర్యులపూర్వమునుండి యున్నది. దాని విశిష్టతను నిలుపవలసిన భారము మీపైనున్నది. శుద్ధ ఆచారులుగ కూలిపోవుట ఇప్పటి కాలాచారముగ నున్నది. హిందూమతమును అనుసరించవలెనని భావస్వాతంత్ర్యమును కెన్నడును విరుద్ధము గాదు శ్రుతి యన్న మాత్రమున శిరోధార్యము గానవసరము లేదు. హిందూమతము నభ్యుదయపథమున నిన్నజాతులకు కెట్టి ఇందలి విశేషమును కెట్టిమాపి ప్రయోజనకరమగునట్లు చెయ్యవలెను. విదేశీయులకు దీని మహత్త్వము దివ్యజ్యోతివలె నిత్యము గనిపించునటుల చూడవలెను.

బెజవాడలో నలుగురి అరెస్టు

బాంబులు, తుపాకులు దొరికినవి

బెజవాడ, డిసెంబరు 6:— దే. ర. నిబంధనలు, ఎక్సప్లోసివు సబ్‌స్టెన్సెస్ ఆక్టు ననుసరించి యిచ్చట నలుగురు అరెస్టుచేయబడి రిమాండు చేయబడిరి. మద్రాసు సి. ఐ. డి. ల ద్వారా వచ్చిన వార్తలను పురస్కరించుకొని బెజవాడపోలీసులు ఈ నలుగురిని అరెస్టుచేసి, విచారణ చేయగా బందరు కాల్వకట్టమీదపూడ్చిపెట్టబడిన రెండుజాబితాక్కలపెట్టెలు దొరికెను వానిలోచాలా సిగరెటుకేసు బాంబులు, నిప్పుపెట్టెల బాంబులు, ఒక నాటు పిస్తోలు, కొన్ని రివాల్వరు తోటాలు నుండెను. తరువాత అరెస్టయిన యిద్దరి యిండ్లలో చేతితోపనిచేయు ప్రెడిలు ముద్రణాయంత్రము ఒక నిప్పుపెట్టెబాంబు ఒక పిస్తోలు గూడ దొరికెను. ఈ సందర్భమున పోలీసువారు ఒక స్త్రీని గూడ అరెస్టుచేసిరి. గాని తరువాత ఆమెను వదలివేసిరి. ఈ ప్రేలుడు ద్రవ్యములను గుంటూరుజిల్లానుండి దిగుమతి చేసిరనియు, కొంతకాలముక్రిందట గుంటూరు, బెజవాడలలో జరిగిన బాంబు ప్రేలుళ్లకును ఈ కేసుకును సంబంధము కలదనియు పోలీసులు నమ్ముటకు ఆధారములు కలవని తెలియుచున్నది.

రష్యా యుద్ధం:

కొత్త సేనలను దింపుటకు జర్మను ప్రయత్నం

లండను, డిశంబరు 6:— నీపరునది వంపుతిరిగే చోట రష్యను సేనలు చాలా ఉధృతంగా విజృంభించినందువల్ల జర్మనులు తమ సేనలను అచటనుండి ఉపసంహరించుకొన్నారని జర్మను వార్తాసంఘపు సైనికవిశేషజ్ఞులు కర్మలు ఎర్నెస్టు వాన్ హోమరు సోమవారం రాత్రి జర్మనురేడియోలో ప్రకటించెను.

తిప్పపోరాటం

క్రెమెంచెగ్గుపై పడమరగా సంకుల సమరం జరుగుతోంది. ఉభయ సేనలు కలియబడి పోరాడుచున్నవి. వేయిమంది జర్మనులకు పైగా మరణించారు.

సేనలను దింపప్రయత్నం

నీపరునది ముఖద్వారం వద్ద డెల్టా ప్రదేశం ఒకటి నాలుకవలె ముందుకు వచ్చియున్నది. దానిమీద తమసేనలను దింపుటకు జర్మనులు ప్రయత్నించారు. దాని పేరు కిన్బర్ను. కిండుర్మిస్కియా కోస్తావద్ది దిగిన జర్మనులను రష్యనులు నిర్మూలించివేశారు. నీపరునదీ ముఖద్వారంవద్ద జర్మనులు చాలా చిక్కుబడిపోలుటవల్లనే ఇచట వారు నిలుటకు ప్రయత్నించారు. కారణమేమనగా, నిరోలా యెపుడద్దాన, ఇచ్చటనేవుండ్డను రష్యనులు తమ దాడులను నల్లసముద్రంలో చేర్చ గలుగుటవల్లనే జర్మనులు చిక్కుపడుచున్నారు.

సత్యమూర్తి గూర్చి జయకరు ప్రశంస

(1-వ పేజి తరువాయి)

మరతు మీరు విధించుట పరహేతుకంకాదని నేను సూచింపగా సత్యమూర్తిగారు అంగీకరించి బొంబాయిపోయి తన పెద్దల నడిగి, రెండువారాలయినాక, వీలుపడదని మర్యాదగా స్నేహభావంతో లేఖ వ్రాసిరి. ఇందుకు చెప్పేనంటే, సత్యమూర్తిగారు యితర పక్షముల అభిప్రాయం గుర్తించి సహనంచూపి ప్రవర్తించగల ఔదార్యంగలవాడు. ఆయన కాంగ్రెసు యెడల భక్తిగలవా డగుటచే తన స్వంత అభిప్రాయం అణచుకొనియైన కట్టుబడియుండెను. అదియే ఆతనిలోనున్న గొప్పదనం.

"శాస్త్రజ్ఞులెవరైన క్రొత్త యంత్రం కనిపెట్టగలిగినచో నామెదడు అతని మెదడు తెరచి చూచినచో మా యిరువురి అభిప్రాయాలు ఒకటేయనియు, అతనిది గూడ రెస్పాన్సిపు సహకారమేననియు తెలియగలదు.

హిందూసాంప్రదాయం

మనదేశంయొక్క సాంప్రదాయమే పరమత సహనం, పరపక్ష సహనం. ఔదార్యము రాజకీయవేత్త ముఖ్యలక్షణమని స్మృతులలో పేర్కొనబడినది. (ఇచట జయకరుగారు కొన్ని శ్లోకములు చదివిరి.) శంకరాచార్యులు బౌద్ధభిక్షులు వాదించుకొన్నపుడు తమ వివాదమునకు పరిష్కర్తగ బౌద్ధగురుని భార్యను నియమించుటకు శంకరాచార్యు డంగీకరించెను. ఆమె వాదమంతా విని శంకరాచార్యుడు గెలిచినట్లు అతని మెడలో పూలమాల వేసెను. అటువంటి సాంప్రదాయంగల దేశమునందు యిపుడున్న రాజకీయ పక్షవివాదము లట్టి శాలమండవు. కాంగ్రెసు ప్రభుత్వం తిరిగి అధికారమునకు వచ్చినపుడు- తప్పక వచ్చునని యే నానమ్మకం- (దీర్ఘహర్షము) యితర పక్షముల అభిప్రాయములకు సహనము ప్రదర్శింప బడునని యే నమ్ముచున్నాను.

సత్యమూర్తిగారు రాజకీయమం లంటే సమస్త శత్రువును అందరు కలసి పోరాడి దునుమాడుటగనే యెంచిరి.

"వారిని 1941 సం॥ జెయిలునుండి బయటకు బ్రతికి వచ్చినపుడు మదరాసులో అభినందించితిని. అధ్యక్షులు జెయిళ్లను ఎంత పొగడినా, అవి మానవులు బాగా జీవించి అభివృద్ధి చెందుట కుద్దేశింపబడినవిశాలు. అంతకన్న అత్తెవారిళ్లు కావు. (నవ్వు) అచటనుండి కాలమంతా వృథాచేయకొనుట నా కిష్టంలేకనే నేను జెయిలుకి పోలేదు. 1941 లో నేను మదరాసు వచ్చినపుడు సత్యమూర్తిగారు చాల జబ్బుతో మారిపోయిరి. అతను చాల మృదుహృదయుడు. నిన్నను స్మరించిన నేరొక దేశాభిమాని ఇనుమువంటివాడు. పీరుభయులు నా మిత్రులే, ఎవరిపద్ధతిని వారు గొప్ప దేశాభిమానులే. అట్టివారి స్మారకచిహ్నంగా, యీ పటములు నాలవు. ఇవి కేవలం నీడలవంటివి. కొన్నేండ్లలో రూపు మాసిపోవునవి. సత్యమూర్తిగారు చిరస్మరణీయంగా నుండాలంటే వారి ఔదార్యం, పరపక్ష సహనం అలవరచుకోవాలి." అని జయకరుగారు నుడివిరి.

సామివెంకటాచలంచెట్టిగారు మహాజన సభాధ్యక్షులు పటమును స్వీకరించుచు ఉపన్యసించిన పిదప, అధ్యక్షులు తమజయిలు జీవితంగూర్చి జయకరు విమర్శకు బదులుగా తాను జెయిలులో ఆరోగ్యవృద్ధిగాంచిన మాట ఎవ్వరు కాదనజాలరనియు, ఇండియా అంతా పెద్దజెయిలుగానున్నపుడు బయటజీవనం సహించలేనపుడు జెయిలుకి పోవడం మంచిదనియు చెప్పిరి.

వి. రంగాచారిగారు వందనము లర్పించుటతో సభముగిసెను.

స్థానిక వార్తలు

వంటచెరకు రేషనింగు ఆర్డరు

మదరాసు, డిశం 7:— వంటచెరకు రేషనింగు ప్రిలిమినరీ ఆర్డరు మదరాసునందు నేటినుండి అమలులోనికి వచ్చును. దీనిని పురస్కరించుకొని, అధికారులు వంటచెరకు రేషనువిధి సమలు జరుపుట కవసరమగు ఏర్పాటుల ప్రారంభించెదరు.

రాజకీయలు

శ్రీ॥ ఎం. ఆర్. జయకరుగారు నేడు దక్షిణం పూనాకు వెడలిపోయిరి.

మదరాసు చెరువు

సి. బి. గోపతి నారాయణస్వామి చెట్టిగారు 1944 సం॥ నకు మదరాసు చెరువుగ నియమింపబడిరి.

అడ్వొకేటు రామమూర్తిగారి సంతాపం

శ్రీ॥ అడ్వొకేటు రామమూర్తిగారు, అడ్వొకేటు 9 వ శాఖ మదరాసునుండి బయలుదేరి 10, 11, 12 తేదీలు గుంటూరుజిల్లా- 13, 14, రాజమండ్రి, కాకినాడ, 15, 16, 17, కృష్ణాజిల్లా సంచారంచేసి 18 తేదీకి తిరిగి మదరాసు వస్తారు.

సర్ సి. రామలింగారెడ్డి జాతీయ బహుమానము

ఆంధ్ర విశ్వవిద్యాలయము నెలకొల్పదరు

బెజవాడ, డిసెంబరు 7:— 'సర్ సి. రామలింగారెడ్డి జాతీయబహుమానము' అను పేర నొక జాతీయబహుమానమును నెలకొల్పుటకు ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు త్వరలో చర్యకైకొననున్నారు. ఈ పారితోషికమును నెలకొల్ప నూచినను ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులను సర్ సి. ఆర్. రెడ్డిగారే గావించియుండిరి. 'విశ్వవిద్యాలయోపాధ్యక్షుని నిధిలో' నున్నట్టియు, సి. ఆర్. రెడ్డి మన్నిపూర్తి సమయమున ఒసంగబడినట్టి రొక్కమును ఒక జాతీయపారితోషికమునకై వినియోగింపవలెనని వారు సూచించియుండిరి. శాస్త్రములయందును, లలితకళలందును ఉపజ్ఞచూపియు పరిశోధనములు గావించియు దేశము నందును, ప్రపంచమునందును ప్రఖ్యాతి పొందినవారికి పారితోషిక మొసంగవలెనని వారు సూచించియుండిరి. ఈ ద్రవ్యమునుండి ప్రతి సంవత్సరము లభించు రూ. 1820 ఆదాయము ఆర్జుడునవాని కొసంగెదరు. ఆ మహాశయునే వార్షికపట్టప్రదాన సమయమున ఉపన్యసింపవలెనని కోరెదరు. ఈ సూచనను సిండికేటువారి రిజివరకే ఆమోదించియుండిరి. సుంటూరులో ఈ నెల 10 తేదీన జరుగనున్న సెనేటుసభలో నిది చర్చకు వచ్చును.

కరాచీ కార్పొరేషను

కరాచీ, డిసెంబరు 6:— కరాచీ కార్పొరేషనులో హిందువులకును, ముహమ్మదీయులకు యింకా చెరి రెండు స్థానములును, సిక్కులకు ఒక స్థానము నొసంగు బిల్లును రాబోవు సింధు ఎసెంబ్లీ సభలో ప్రతిపాదింప సింధు ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారు.

స్మట్సు ప్రసంగం: టర్కీప్రజల అనుమానం

అంకారా, డిసెంబరు 7:— స్మట్సు నేడాని చేసినప్రసంగంవల్ల టర్కీప్రజల్లో ఆశ్చర్యమూ, అనుమానమూ జనించింది. ఇంతవరకు మిత్రరాజ్యనాయకులు ప్రకటించిన భవిష్యత్ప్రపంచ వ్యవస్థకు భిన్నంగా స్మట్సు మాట్లాడినారనీ, ఇది సమయోచితంగా లేదని అనుకుంటున్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

బెజవాడ, డిసెంబరు 2:— ఈ నెల మొదటి తేదీన ఏలూరులో సెంట్రల్ బ్యాంకు యొక్క బ్రాంచి దివాన్ బహదూర్ మోతే గంగరాజు గారిచేత తెరువబడినది. గుంటూరు, తెనాలి పట్టణములలో కూడ ఈ బ్యాంకు బ్రాంచీలు త్వరలో తెరువబడునని తెలియుచున్నది. (ఒ. వి.)

చిట్లవేకల అమ్మకము

నికరమైన ధర గ్రోసు రూ 48/- బు. దరువ అడ్రసుకు వారి పెట్టియంకొనవచ్చును. జ్ఞానసాగర్ ప్రెస్, అలువేవాడి, బొంబాయి 4. జాబులు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయవలెను.
DNYANSAGAR.

తోట విత్తనములు

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు ... ... రు. 1-8-0
,, ,, ఇంగ్లీషు కూరలవిత్తనములు ... రు. 3-0-0
,, ,, యిండియన్ కూరలవిత్తనములు ... రు. 1-8-0
,, రకాలు పండ్ల చెట్లవిత్తనములు ... రు. 6-0-0
,, రకాల రోజాపూల విత్తనములు ... రు. 6-0-0
,, రకాల గ్రోలనులు ... ... రు. 6-0-0
ఎం. దేవప్ప అండ్ సన్,
స్టోరిస్టు, బెంగుళూరు సిటి.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు. 800/-లు గడించుకొనండి ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు పూర్తివివరాలు ఉచితము. 2(2-111)
NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

కుష్ఠు, బొల్లివగైరా

మేహమచ్చలు, సెగ, పవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

పాలసుగంధితైలం

పవామేహాను, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం.
20 తు॥ డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరినేపి, నెల్లూరుజిల్లా.

నాన్‌కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది
మీ పైర్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్‌వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

రెక్రూటుమెంటు

ఇండియన్ ఎయిర్ ఫోర్సు
ఎయిర్ ఫోర్సులో యీ దిగువ పనులయందు ట్రేయినింగు పొందుటకు, అభ్యర్థులను సందర్శించి సెలెక్టు చేసుకొనుటకుగాను, మద్రాసు, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు (ఎయిర్‌ఫోర్సు) డిసెంబరు మాసములో యీ క్రింది పట్టణములకు విచ్చేయుదురు.
వైర్లెస్ ఆపరేటర్లు, ఇన్‌స్ట్రుమెంటు రిపేరర్లు, ఆర్మరర్లు, ఎలక్ట్రీషియన్లు, ఫ్లయిట్ మెకానిక్కులు, షీట్ మెటల్ వర్కర్లు, సహస్తాలు, ఫొటోగ్రాఫర్లు వగైరా.
మదనపల్లి, ట్రావెలర్సుబంగళా డిసెంబరు 13; చిత్తూరు, ట్రావెలర్సుబంగళా డిసెంబరు 14, 15; వెల్లూరు, ట్రావెలర్సు బంగళా డిసెంబరు 16, 17, 18.



ది. మెట్టూర్ కెమికల్ అండ్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్.
మెట్టూరు డామ్ (కావేరి బ్రదర్స్ లిమిటెడ్, త్రిచినాపల్లి) సౌత్ యిండియా
మద్రాసు ఆఫీసు: 120 ఆర్మీనియన్ వీధి, సి. టి. మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.